## ఫరిశ్తా వారము - 3

**1. స్వమానము** – నేను పవిత్రతా ఫరిశ్తాను.

– ఫరిశ్తా అంటే సర్వుల కొరకు కళ్యాణ భావనతో నిండుగా ఉన్నవారు... ప్రకాశవంతమైన శరీరంలో ఉండి... ప్రతి అంగము నుండి లైట్-మైట్‌ను వ్యాప్తి చేస్తూ... అతీతంగా మరియు సర్వులకు ప్రియంగా... గుణాలు మరియు శక్తులతో సంపన్నంగా... భూమి మీద కాక సదా పైన విరాజమానమై... దయాహృదయముతో ప్రకృతి మరియు ప్రపంచంలోని సర్వాత్మలకు సకాశ్‌ను ఇచ్చేవారు...

**2. యోగాభ్యాసం** –

1. నేను పవిత్రతా ఫరిశ్తాను... కమలాసనంపై విరాజమానమై ఉన్నాను... ఎగిరి సూక్ష్మవతనానికి వెళ్ళి... బాబాతో చేయి కలిపి... దృష్టి తీసుకుని తిరిగి సాకార వతనంలోని సాకార దేహంలోకి వచ్చాను... ఈ డ్రిల్‌ను రోజంతటిలో అనేకసార్లు చెయ్యండి.
2. నేను పవిత్రతా ఫరిశ్తాను, ప్రకృతికి యజమానిని... నేను ఆకాశంలో ఉన్నాను... నా నుండి పవిత్ర వైబ్రేషన్లు వెలువడి ప్రకృతి యొక్క పంచ తత్వాలను పావనం చేస్తున్నాయి...
3. అవ్యక్త ఫరిశ్తా అయిన బ్రహ్మాబాబాను ఆహ్వానించండి – నా బాబా, ప్రియమైన బాబా, మధురమైన బాబా, మీరు నా వద్దకు సాకార లోకంలోకి రండి, బాబా వచ్చి నా తోటే ఉన్నట్లుగా అనుభవం చేయండి, నన్ను చూస్తున్నారు, నాతో మాట్లాడుతున్నారు, ఒకసారి నన్ను చిన్న పిల్లవాడిగా చేసి తమ ఒడిలోకి తీసుకుంటున్నారు, మరోసారి తమ భుజాలపైకి ఎత్తుకుంటున్నారు... నేను బాబాతోటే ఉంటూ అతీంద్రియ ఆనందాన్ని అనుభవం చేస్తున్నాను...

**3. ధారణ - అతీతము మరియు ప్రియము**

– అందరితో ఉంటూ, పదార్థాలు మరియు సాధనాలను ఉపయోగిస్తూ వాటి నుండి వెంటనే డిటాచ్(అతీతంగా) అయిపోవాలి. ఈ వినాశీ సాధనాలన్నీ కేవలం ఉపయోగించడానికే, ఇవి నాతో వచ్చేవి కావు. మన శ్రేష్ఠ స్థితియే మనతో నిజంగా వచ్చేది. మనుష్యులకు ప్రేమను ఇవ్వాలి, మళ్ళీ అతీతంగా అయిపోవాలి. కార్యంలో తోడుగా నిలవాలి మళ్ళీ అతీతంగా అయిపోవాలి. బాధ్యతలు పూర్తి చెయ్యాలి, కర్మలు చెయ్యాలి మళ్ళీ అతీతంగా అయిపోవాలి – ఈ అభ్యాసాన్ని పెంచుతూ ఉండాలి.

**4. చింతన** -

– ఫరిశ్తా అంటే ఏమిటి?

– ఏయే విషయాలు నన్ను ఫరిశ్తాగా అవ్వనివ్వడం లేదు?

– బాబా సమానంగా ఫరిశ్తాగా అవ్వాలంటే నేనేమి చెయ్యాలి? (లిఖితపూర్వక ప్రణాళిక తయారుచేసుకోండి)

**5. కర్మయోగుల కొరకు** – ఓ మహా కర్మయోగుల్లారా! ప్రపంచానికి మీ తపస్సు చాలా అవసరము కావున స్వయాన్ని వ్యర్థం నుండి ముక్తి చేసుకుని మహా తపస్సులో లీనమవ్వండి. ఈ తపస్సే ఆత్మను ఈశ్వరీయ సుఖాలతో నిండుగా చేసేది. ఈ సుఖము కేవలం వర్తమానంలోనే లభిస్తుంది. కావున సమయానికి మహత్వాన్ని ఇస్తూ స్వయాన్ని యోగయుక్తంగా చేసుకోండి తద్వారా స్వ కళ్యాణంతో పాటు ప్రపంచ కళ్యాణం కూడా జరుగుతుంది.